క్లుప్తంగా

విద్యార్థులకు నగదు బహుమతుల అందజేత

తాళ్లపూడి: వేగేశ్వరపురంలోని కేఎస్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. మొత్తం 25 మందికి రూ.67 వేల నగదును కమిటీ సభ్యులు అందించారు. గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడు నుంచి పదో తరగతి వరకు చదువులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 17 మందికి రూ.48,500 అందజేశారు. అలాగే ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన ఎనిమిది మందికి రూ.18,500 అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు అడ్డాల డేవిడ్‌రాజు, పరస రాధాకృష్ణ, శీర్ల బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ

గోపాలపురం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1985–86 చదువుకున్న పదో తరగతి విద్యార్థులు మద్దిపాటి సతీష్‌బాబు, రమేష్ చౌదరి రూ.70వేల విలువ చేసే జామెంట్రీ బాక్స్‌లను గురువారం విద్యార్థులకు అందజేశారు. సుమారు 700మంది విద్యార్థులకు ఉపయోగపడే జామెంట్రీ బాక్స్‌లను ఆయన అందజేశారు. దాతలను పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు

కొవ్వూరు: కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతలో భాగంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు గురువారం ఉపకార వేతనాలు అందించారు. స్థానిక బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఐదు నుంచి పది వరకూ తరగతికి ఒకరి చొప్పున ఎంపిక చేసి నగదు అందజేశారు. 5, 6, 7 విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.3 వేలు, 8, 9, 10 విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున పంపిణీ చేశారు. బ్యాంకు మేనేజర్ పద్మావతి మౌనిక, ప్రధానోపాధ్యాయుడు రామానుజన్, ఉపాధ్యాయులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మాతా సేవా ట్రస్టు తరపున..

కొవ్వూరులోని పీఎంఎంఎం(మునిసిపల్) హైస్కూల్లో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు మాతా సేవాట్రస్టు తరపున గురువారం నగదు పారితోషికాలు అందజేశారు. ప్రథమస్థానం సాధించిన షేక్ మరియన్ సలేహాకు రూ.5 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎస్.స్వాతికకు రూ.2 వేలు, గణితంలో నూరు మార్కులు సాధించిన జి.సంతోషిణికి రూ.1,500 అందించారు. ట్రస్టు వ్యవస్థాపకుడు సూర్యసత్యనారాయణ, సభ్యులు సుబ్రహ్మణ్యం, హెచ్‌ఎం గంగాభవాని పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

నల్లజర్ల: తూర్పుచోడవరంలో శతాధిక వృద్ధురాలు చోడసాని అచ్చాయమ్మ(102) గురువారం మృతి చెందారు. ఆమె భర్త సత్యనారాయణ102 సంవత్సరాల వయస్సులో ఎనిమిదేళ్ల క్రితం మృతి చెందారు. వీరికి నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వందకుపైగా మనవలు, మునిమనవలు ఉన్నారు.

పర్యాటకంగా గాంధీ స్మారక కేంద్ర అభివృద్ధి



మల్లవరంలో గాంధేయవాదిని సత్కరిస్తున్న దృశ్యం

చాగల్లు: ఏపీ గాంధీ స్మారక నిధి ఆధ్వర్యంలో మల్లవరం గాంధీ స్మారక కేంద్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని ఏపీ గాంధీ స్మారకనిధి ఎగ్జిక్యూటివ్ ఇందుకూరి ప్రసాదరాజు అన్నారు. మల్లవరం గాంధీ స్మారక కేంద్రం ఆనంద నికేతన్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవం గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలను పాటించాలన్నారు. ఈ సందర్భంగా గాంధేయవాది కొంపెల్ల రామకృష్ణమూర్తిని సత్కరించారు. వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ సర్పంచ్ లకంసాని సూర్యప్రకాశరావు, సర్పంచ్ కోడూరి లక్ష్మీసుభాషిణి, సాయిరాం సీఫుడ్స్ అధినేత లకంసాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడితో జెండా ఆవిష్కరణపై వివాదం

తాళ్లపూడి: వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ పతాకావిష్కరణ టీడీపీ నాయకుడితో చేయించడం వల్ల వివాదస్పదమైంది. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొటోకాల్ పాటించకుండా టీడీపీ నాయకుడితో జెండాను ఆవిష్కరించడంతో గ్రామంలో వివాదం చెలరేగింది. దీనిపై గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, కళాశాల కమిటీ చైర్మన్ ఎస్.రమాదేవి అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం విద్యాకమిటీ చైర్మన్, లేదా వైస్ చైర్మన్, లేదా ప్రిన్సిపాల్, లేదా సర్పంచ్ జెండా ఆవిష్కరించాలి. వాళ్లెవరూ కాకుండా ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్ గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కైగాల శ్రీనివాస్‌తో జెండా ఆవిష్కరణ చేయించారు. ప్రిన్సిపాల్ ప్రొటోకాల్ పాటించలేదని, దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని సర్పంచ్ కొమిక్కరెడ్డి పరశురామారావు, కళాశాల చైర్మన్ ఎస్.రమాదేవి తెలిపారు. అంతే కాకుండా ఇటీవల కళాశాలలో జరిగిన కొత్త పుస్తకాలు పంపిణీలో కూడా ప్రిన్సిపాల్ ప్రొటోకాల్ పాటించలేదని ఆరోపించారు. దీనిపై ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ తాను స్థానిక ఎమ్మెల్యేను ఆహ్వానించగా ఆయన రావడానికి కుదరదు అని తెలపడంతో టీడీపీ నాయకులతో జెండా ఆవిష్కరణ చేయించినట్టు తెలిపారు.



తాళ్లపూడి ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ తదితరులు



కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరు పట్టణంలో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జెండాను ఎగుర వేస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకట్రావు



దేవరపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ కె. రాజ్యలక్ష్మి



నల్లజర్ల మండలపరిషత్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బంక జయలక్ష్మి

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

- వాడవాడలా పంద్రాగస్టు వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఎగుర వేసిన మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు



దేవరపల్లి మండలం యర్నగూడెంలో తన క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న హోం శాఖ మాజీ మంత్రి తానేటి వనిత



శశి వేలివెన్నులో సంప్రదాయ నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు



తిమ్మరాజుపాలెంలో జాతీయ నాయకుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ ఆదినారాయణ

నిడదవోలు: నియోజకవర్గంలో వాడవాడలా గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో శాంతి నగర్ వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రాంభూపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ముంగండి కృపానందం, గాజుల రంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, కామిశెట్టి సత్యనారాయణ, ఎస్‌కే వజీరుద్దీన్ పాల్గొన్నారు.

పెరవలి: మండలంలోని ఖండవల్లి రవళి స్పిన్నింగ్ మిల్లులో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ జాతీయ జెండాను ఎగుర వేశారు. పెరవలి మండల పరిషత్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవంలో ఎంపీపీ కార్నెల్ల ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు.

ఉండ్రాజవరం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ వి.అప్పలరాజు, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ రాజనాల ప్రసాద్, ఉండ్రాజవరం శాఖ గ్రంథాలయం వద్ద సర్పంచ్ మెండే వెంకట్రావు జెండా ఎగురవేశారు.

నిడదవోలు రూరల్: సమిశ్రగూడెం ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ భాగ్యలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు జెడ్పీటీసీ కొయ్యే సూరిబాబు, వైస్ ఎంపీపీ వడల రత్నకుమారి, ఎంపీటీసీలు అంగర ఝాన్సీరాణి, ఎంపీడీఓ పి.శామ్యూల్, ఏఓ రత్నరాజులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమిశ్రగూడెం సచివాలయాల వద్ద సర్పంచ్ దేశాబత్తుల జోత్స్న ప్రియాంక, కార్యదర్శి ప్రకాశరావు, తిమ్మరాజుపాలెంలో వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, సర్పంచ్ ముప్పిడి చంద్రశేఖర్ పతకావిష్కరణ చేశారు. సమిశ్రగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ రమేష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **తాళ్లపూడి:** స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీవో వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.రవీంద్రనాథ్, తాళ్లపూడి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై టి రామకృష్ణ పతాకావిష్కరణ చేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల వద్ద సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

వేడుకల్లో పాల్గొన్న మాజీ హోంమంత్రి వనిత

దేవరపల్లి: యర్నగూడెంలోని తన క్యాంపు కార్యాలయం వద్ద రాష్ట్ర హోం శాఖ మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గం ఇన్‌చార్జి తానేటి వనిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యకర్తలు, నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, గోపాలపురం జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, నల్లజర్ల మండల పార్టీ అధ్యక్షులు గగ్గర శ్రీనివాస్, ద్వారకాతిరుమల మండల పార్టీ అధ్యక్షుడు ప్రతాపనేని వాసుబాబు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కేవీకే దుర్గారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

నల్లజర్ల: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బంక జయలక్ష్మి జాతీయజెండాను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీలు అచ్యుత శివాజీరావు, ఆరుగొల్లు మణి పాల్గొన్నారు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణారావు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు. పోతవరం పీహెచ్‌సీ వద్ద డాక్టరురాజశేకర్,డాక్టరు వెంకట్రావుల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేసి గర్భిణులకు పండ్లు అందజేశారు. అనంతపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ పతాకావిష్కరణ చేశారు.

గోపాలపురం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.ప్రదీప్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై కర్రి సతీష్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. గోపాలపురం వైఎస్సార్ జంక్షన్ వద్ద 30 అడుగుల జాతీయ జెండాను గోపాలపురం జమిందార్ బీరపల్లి కిషోర్‌బాబు ఆవిష్కరించారు.

అలరించిన విద్యార్థినుల నృత్యం

ఉండ్రాజవరం: మండలంలో శశి వేలివెన్ను విద్యా సంస్థల ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలంరించాయి, కోలాటం, సాంప్రదాయ నృత్యాలు, థింసా నృత్యం, కర్రసాము, పిరమిడ్స్, మార్చ్‌ఫాస్ట్, ఫైర్ డ్రిల్, రిబ్బన్ డ్రిల్, బాలికల దేశభక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్ షానూర్, వైస్ చైర్మన్ బూరుగుపల్లి లక్ష్మీసుప్రియ, డైరెక్టర్ శశిప్రియ పాల్గొన్నారు.



తాళ్లపూడిలో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



నిడదవోలు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు

రాష్ట్రాభివృద్ధికి ప్రతి పౌరుడు తోడ్పాటునందించాలి

కొవ్వూరు: రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సబ్ కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయం, అభాస్య స్కూలు, మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సబ్ కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, అర్బన్ బ్యాంకు చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ,ఇన్‌చార్జి తహసీల్దార్ కె.అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. పట్టణ సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ పి.విశ్వం, మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ బావన రత్నకుమారి జెండా ఆవిష్కరించారు. ఏఎంసీ కార్యాలయంలో సూపర్‌వైజర్ ఇర్రి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ(నారాయుడు), రూరల్ సర్కిల్ ఆఫీస్ వద్ద, రూరల్ పోలీసు స్టేషన్ వద్ద రూరల్ ఎస్సై కె.శ్రీహరిరావు జాతీయజెండాను ఆవిష్కరించారు. కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతీ జాతీయ జెండాను ఎగుర వేశారు. రెండో అదనపు మేజిస్ట్రేట్ జి.సాయికృష్ణ, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలి

స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు కావస్తున్న అణగారిన వర్గాలకు ఇంకా తగిన న్యాయం జరగడం లేదని, పాలకులంతా వారి అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు సూచించారు. పట్టణంలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, వైస్ చైర్‌పర్సన్లు మన్నె పద్మ,గంద్రోతు అంజనీదేవి, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి గంధం శేషసాయి, నాయకులు ఉప్పులూరి సూరిబాబు, బత్తి నాగరాజు, సిద్ధన వాసు, లంకదాసు సముద్రం, కె.త్రిమూర్తులు, పిట్టా శ్రీనివాస్, కవల నాగేశ్వరరావు, చొప్పాల అప్పలనాయుడు, సూర్ల నగేష్, బోడపాటి హనుమంతరావు, పరిమి సోమరాజు, దాసరి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు



రాజమహేంద్రవరంలో మంత్రి దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఈవోపీఆర్డీ ప్రసాద్, నిడదవోలు సివిల్ సప్లైస్ డీటీ ఎం.అనిల్‌కుమార్, సమిశ్రగూడెం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ భాస్కర్,తాళ్లపాలెం వీఆర్వో ఎ.శ్రీనివాస్, పెరవలి మండల సర్వేయర్ ఏవీఎస్ గోపాలకృష్ణ, చాగల్లు ఎంపీడీవో ఎన్.బుజ్జి, సత్యనారాయణ దంపతులు, సర్దార్

నిడదవోలు రూరల్/ఉండ్రాజవరం/పెరవలి/చాగల్లు: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. నిడదవోలు సివిల్ సప్లైడీటీ ముప్పిడి అనిల్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జి.సోమేశ్వరరావు, కలవచర్ల గ్రేడ్–1 పంచాయతీ కార్యదర్శి ఎస్.రత్నమాలిక, తాళ్లపాలెం వీఆర్వో ఎ.శ్రీనివాస్, డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ వీరభద్రకుమార్, సమిశ్రగూడెం సచివాలయ–2 వెల్ఫేర్ అసిస్టెంట్ పీఎస్‌కే భాస్కర్, ఈవోపీఆర్డీ జేడీవీ ప్రసాద్, పెరవలి మండల సర్వేయర్ ఏవీఎస్ గోపాలకృష్ణ, పశువైద్యాధికారి చరణ్, ఎలక్ట్రికల్ ఏఈ డేవిడ్ నిశ్చల్, చాగల్లు ఎంపీడీవో ఎస్.బుజ్జి, ముక్కామల జూనియర్ పశువైద్యాధికారిణి సోమేశ్వరిలకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. ఉండ్రాజవరం మండలం పసలపూడి గొడిచర్ల లాక్ సూపరింటెండెంట్ ముప్పిడి విజయ్‌కుమార్ భీమవరంలో మంత్రి నిమ్మల రామానాయుడు, కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు.

బలుసుకు ఉత్తమ సేవా పురస్కారం

దేవరపల్లి: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ దేవరపల్లి మండల చైర్మన్, రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులు ఉత్తమ సేవా పురస్కార అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాలలో రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. 2022–24లో మండల మానవత సంస్థ అధ్యక్షుడిగా పని చేసిన సత్యనారాయణ దంపతులు సుమారు రూ.1.10 కోట్ల వ్యయంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందుకు అవార్డు అందుకున్నారు.

వీఆర్‌ఏ సర్దార్‌కు ఉత్తమ సేవా అవార్డు

నల్లజర్ల: స్థానిక వీఆర్‌ఏగా పనిచేస్తున్న షేక్ సర్దార్ ఉత్తమ వీఆర్‌ఏగా ఎంపికయ్యారు. రాజమహేంద్రవరంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో రాష్ట్ర మంత్రి కందులదుర్గేష్, కలెక్టరు ప్రశాంతి చేతులమీదుగా ప్రశంసాపత్రం, అవార్డు అందుకున్నారు. పలువురు అభినందించారు.